శీతోష్ణస్థితి

- **ఉష్ణమండల సముద్ర ప్రభావ శీతోష్ణస్థితి:**
  తీర ప్రాంతాల్లో దైనిక ఉష్ణోగ్రతల వ్యత్యాసం స్వల్పంగాను, శీతల సముద్ర పవనాలు, తేమతో కూడిన మితమైన, ఒకే విధమైన శీతోష్ణస్థితి లక్షణాలు ఉంటాయి. దీనినే ఉష్ణమండల సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి అంటారు.
- **ఖండాంతర్గత శీతోష్ణస్థితి:**
  దేశ అంతర్భాగాల్లో అంటే తీర ప్రాంతం నుంచి దూరంగా ఉన్న భూభాగాల్లో తీవ్ర వాతావరణ పరిస్థితులుంటాయి. అక్కడి శీతోష్ణస్థితిని 'ఖండాతర్గత శీతోష్ణస్థితి' అంటారు.
- **ఋతు పవనం:**
  భారత ఉపఖండం, హిందూ మహాసముద్రాల మధ్య ఋతువులను అనుసరించి పవనాలు వీయటాన్ని వెనుకకు మరలడాన్ని మౌలికంగా 'ఋతుపవనాలు' అంటారు
- **ఋతు పవనారంభం** (Monsoon Burst):
  సముద్ర ప్రభావిత గాలులు ఉత్తరంగా వీచి, గాలి ప్రసరణలో చిక్కుకోవడంతో ప్రచండమైన ఉరుములు, మెరుపులు సంభవించిన వర్షగమనాన్నే 'ఋతుపవనారంభం' అంటారు.
- **కరువులు:**
  అధిక ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలం ఉండే పొడి వాతావరణంతో పాటు సరిపడినంత వర్షం కురవక పోవటం వల్ల, మృత్తికల్లో తేమ తక్కువగా ఉండడం వల్ల 'కరువు' సంభవిస్తుంది.
- **'కరువు':**
  సామాన్య వర్షపాతంలో 75% కన్న తక్కువ వర్షపాతం ఉండే స్థితి.
- **'తీవ్రమైన కరువు':**
  సామాన్య వర్షపాతంలో 50% కన్న తక్కువ వర్షపాతం ఉండే స్థితి.

1. భారత దేశంలో ఋతుపవనాల విధానాన్ని విపులంగా వివరించడండి?

జ॥ భారతదేశ వాతావరణాన్ని 4 ఋతువులుగా విభజించవచ్చు.

అవి. 1) శీతాకాలం 2) వేసవికాలం 3) నైఋతి ఋతుపవన కాలం
4) ఈశాన్య ఋతుపవన కాలం (లేదా) తిరోగమన ఋతుపవన కాలం.

- **నైరుతి ఋతుపవన కాలం:** నైరుతి ఋతుపవన కాలం జూన్ మధ్య నుంచి సెప్టెంబరు మధ్య వరకు ఉంటుంది. ఉష్ణోగ్రత పెరగడం వల్ల ముందుగా వాయవ్య మైదానాల్లోను, తర్వాత తూర్పుగా గంగా మైదానంలోను అల్ప పీడన వ్యవస్థ ఏర్పడుతుంది. భూమధ్య రేఖా ప్రాంతంలో తేమతో కూడిన

పవనాలు హిందూ మహాసముద్రం మీదుగా ఈ అల్ప పీడన ప్రాంతం వైపు ఆకర్షితమౌతాయి. ఈ సముద్ర ప్రభావిత గాలులు ఉత్తరంగా వీచి, గాలి ప్రసరణలో చిక్కుకోవడంతో ప్రచండమైన ఉరుములు, మెరుపులు సంభవించిన తర్వాత అకస్మాత్తుగా వర్షం కురుస్తుంది. దీనినే 'ఋతుపవనారంభం' అంటారు.

- ఋతు పవనాలు కేరళ తీరంలో జూన్ మొదటి వారంలో (లేదా) అంతకన్న ముందే ప్రారంభమై, జులై మొదటి వారం నాటికి మిగిలిన దేశమంతటా విస్తరిస్తాయి.
- తమిళనాడు కోస్తా ప్రాంతం, ఆంధ్రప్రదేశ్ దక్షిణ కోస్తా ప్రాంతాలు తప్ప భారతదేశం లోని ప్రతి ప్రాంతంలో నైరుతి ఋతుపవనాల వల్ల తగిన పరిమాణంలో వర్షం కురుస్తుంది.
- తిరోగమన ఋతుపవనకాలం: నైరుతి ఋతు పవనాలు ఉత్తర భారతదేశంలో తిరోగమనం చెంది, ఈశాన్య ఋతుపవనాలై సెప్టెంబరు మధ్య నుంచి డిసెంబరు మధ్య వరకు వీస్తాయి. కోరమండల్ తీర ప్రాంతంలో చెప్పుకోదగిన పరిమాణంలో వర్షం కురుస్తుంది. తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్, వాటి పరిసర జిల్లాల్లో అక్టోబరు, నవంబర్ నెలల్లో తరచుగా వర్షం కురుస్తుంది.

2. సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితికి, ఖండాతర్గత శీతోష్ణస్థితికి గల భేధాన్ని తెల్పండి?

సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి	ఖండాతర్గత శీతోష్ణస్థితి
1. తీర ప్రాంతాల్లోని దైనిక ఉష్ణోగ్రతల వ్యత్యాసం స్వల్పంగాను, శీతల సముద్ర ప్రవాహ పవనాలు, తేమతో కూడిన మితమైన, ఒకే విధమైన శీతోష్ణస్థితిని 'సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి' అంటారు.	1. తీర ప్రాంతం నుంచి దూరంగా ఉన్న భూభాగంలో తీవ్ర వాతావరణ పరిస్థితులు ఉంటాయి. దీనినే ఖండాత్గరత శీతోష్ణస్థితి అంటారు.
2. వేసవి, శీతాకాలంలో ఉష్ణోగ్రత వ్యత్యాసాలు తక్కువ.	2. ఉష్ణోగ్రతా వ్యత్యాసాలు ఎక్కువ.
3. శీతాకాలంలో చలి తక్కువగా ఉంటుంది.	3. శీతాకాలంలో చలి ఎక్కువగా ఉంటుంది.
4. సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితికి ఉదా: విశాఖపట్టణం	4. ఖండాతర్గత శీతోష్ణస్థితికి ఉదా: డిల్లీ

జ॥

3. ధార్న్‌థ్వైట్ శీతోష్ణస్థితి ప్రాంతాల వర్గీకరణను వివరించండి.

ధార్న్‌థ్వైట్ జలసంతులన భావన ఆధారంగా భారతదేశ శీతోష్ణస్థితిని అతి ఆర్ధ్ర, ఆర్ధ్ర, తేమ

ఉపఆర్ద్ర, శుష్క ఉపఆర్ద్ర, ఉపశుష్క, శుష్క అనే ఆరు ప్రాంతాలుగా విభజించారు.

1. అతిఆర్ద్ర శీతోష్ణస్థితి ప్రాంతం గోవాకు దక్షిణంగా ఉన్న పశ్చిమ తీరంలోను, ఈశాన్య భారతదేశంలోను ఉంది.
2. ఆర్ద్ర శీతోష్ణస్థితి ప్రాంతం పశ్చిమ తీరాన్ని ఆనుకొని ఉన్న అన్ని ప్రాంతాల్లోను, పశ్చిమ బెంగాల్ ఉత్తర భాగంలోను, ఈశాన్య భారతదేశానికి ఆనుకొని ఉన్న ప్రాంతాల్లోను ఉంది.
3. తేమ ఉప ఆర్ద్ర శీతోష్ణస్థితి ప్రాంతం పశ్చిమకనుమలు, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌ల్లో ఉంది.
4. శుష్క ఉప ఆర్ద్ర శీతోష్ణస్థితి ప్రాంతం గంగానది లోయలోను, మధ్య భారత దేశంలోని ఈశాన్య భాగంలోను ఉంది.
5. ఉప శుష్క శీతోష్ణస్థితి ప్రాంతం ద్వీపకల్ప అంతర్భాగంలోను, పశ్చిమ మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబ్‌ల్లో ఉంది.
6. శుష్క శీతోష్ణస్థితి ప్రాంతం సౌరాష్ట్ర – కచ్ ప్రాంతంలోను, రాజస్థాన్‌లోను ఉంది.

ఖాళీలు పూరించండి

1. DPAP(Drought Prone Area Programme)అంటే: .....
2. భారతదేశంలో ..... ఋతుపవనాల వల్ల అధ్యధిక వర్షపాతం సంభవిస్తుంది.
3. భారతదేశ అంతర్భాగంలోని శీతోష్ణస్థితి .....
4. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం పొందే రాష్ట్రం .....
5. మెట్టమెదట ఋతుపవనారంభం జరిగే రాష్ట్రం .....
6. భారతదేశ శీతోష్ణస్థితి స్థూలంగా ..... శీతోష్ణస్థితి.
7. ..... ఆధారంగా ధార్న్‌థ్వైట్ శీతోష్ణస్థితిని వర్గీకరించారు.
8. ..... సం॥లో జాతీయ వరద నియంత్రణ కార్యక్రమం ప్రవేశపెట్టారు.
9. సామాన్య వర్ష పాతంలో 50% కన్న తక్కువ వర్షపాతం ఉన్న స్థితి .....
10. తిరోగమన ఋతుపవనాల వల్ల అధిక వర్షం పొందే తీరం .....

జవాబులు

1. కరువుకు గురయ్యే ప్రాంతాల ప్రణాళిక 2. నైరుతి 3. ఖండాంతర్గత శీతోష్ణస్థితి
4. రాజస్థాన్ 5.కేరళ 6. ఉష్ణ మండల ఋతుపవన 7. జల సంతులన భావన
8. 1954 9. తీవ్రమైన కరువు 10. తమిళనాడు

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'మాన్‌సూన్' అనే పదం ..... ఏ భాషకు చెందింది.
   ఎ) గ్రీకు బి) అరబిక్ సి) ఇంగ్లిష్ డి) లాటిన్
2. భారత దేశం ఏ ఋతుపవనాల వల్ల అధిక వర్షపాతం పొందుతోంది.
   ఎ) నైరుతి బి) ఈశాన్య సి) అగ్నియ డి) వాయువ్య

3. మన దేశంలో అత్యల్ప వర్షపాతాన్ని పొందే ప్రాంతం
   ఎ) జైపూర్ బి) జోధ్‌పూర్ సి) చిరపుంజి డి) జైసల్మీర్
4. తక్కువ వర్షపాతం నమోదయ్యే రాష్ట్రం
   ఎ) రాజస్థాన్ బి) పంజాబ్ సి) కర్ణాటక డి) గోవా
5. జాతీయ వరద నియంత్రణ కార్యక్రమం ప్రవేశపెట్టిన సంవత్సరం?
   ఎ) 1951 బి) 1952 సి) 1953 డి) 1954
6. జల సంతులన భావన ఆధారంగా శీతోష్ణస్థితిని వర్గీకరించింది.
   ఎ) కొప్పెన్ బి) థార్న్‌థ్వైట్ సి) కోరియాలీస్ డి) యాండర్సన్ సెల్సియస్
7. ఖండాతర్గత శీతోష్ణస్థితి ఉన్న ప్రాంతం
   ఎ) ఢిల్లీ బి) గుజరాత్ సి) కేరళ డి) తమిళనాడు
8. 'ఋతు పవనా రంభం' ..... రాష్ట్ర తీరప్రాంతంలో జరుగుతుంది.
   ఎ) కేరళ బి) విశాఖపట్టణం సి) చెన్నై డి) తమిళనాడు
9. ఈశాన్యా ఋతుపవనాల వల్ల చెప్పుకోదగ్గ పరిమాణంలో వర్షం పొందే ప్రాంతం
   ఎ) కోరమండల్ తీరం బి) సర్కార్ తీరం సి) కేరళతీరం డి) కొంకణతీరం
10. నైరుతి ఋతుపవనాల వల్ల ఎక్కువ వర్షపాతం పొందే తీరం
    ఎ) మలబారు తీరం బి) తమిళనాడు తీరం సి) కర్ణాటక తీరం డి) కొంకణతీరం

జవాబులు

1- బి 2. ఎ 3. డి 4. ఎ 5.డి 6. బి 7. ఎ 8. ఎ 9. ఎ 10. ఎ

జతపరచండి

గ్రూప్ – ఎ

1.	శుష్క శీతోష్ణస్థితి	( )	ఎ.	బ్రహ్మపుత్ర లోయ
2.	నైరుతి ఋతుపవనకాలంలో వర్షచ్ఛాయ ప్రాంతం	( )	బి.	దక్కన్ పీఠభూమి
3.	అర్ధ శుష్క శీతోష్ణస్థితి	( )	సి	చెన్నై
4.	ఖండాంతర్గత శీతోష్ణస్థితి	( )	డి	పశ్చిమ రాజస్థాన్
5.	తీవ్రంగా వరదలు సంభవించే ప్రాంతం	( )	ఇ.	ఢిల్లీ

జవాబులు


1. డి 2. సి 3. బి 4. ఇ 5. ఎ

గ్రూప్ – బి

1.	జలసంతులన భావన	( )	ఎ. జాతీయ విపత్తులు
2.	నెలసరి ఉష్ణోగ్రత, వర్షపాతం	( )	బి.జాతీయ వరద నియంత్రణ కార్యక్రమం
3.	కరకట్టల నిర్మాణం, పరీవాహమార్గాల నిర్మాణం	( )	సి. కొప్పెన్
4.	తిరోగమన ఋతుపవనాల వల్ల అధికవర్షం	( )	డి. తమిళనాడు తీరం
5.	క్రమరహిత వర్షపాతం	( )	ఇ. థార్న్‌థ్వైట్


జవాబులు

1.ఇ 2. సి 3. బి 4. డి 5. ఎ



భారతదేశము - నైరుతి ఋతుపవన ఆగమనం

వర్షపాత విస్తరణ



శీతోష్ణస్థితి వర్గీకరణ

జలసంతులన భావన – థార్న్‌థ్వైట్

